**కథ**

''అ లేచిపోయిందే, అమ్మా'' అన్నాడు రాజారావు ల్లితో, తను ప్రతి నెలా ఆమెకివ్వాల్సిన రెండువేలు ఇస్తూ.

''ఎవర్రా లేచిపోయింద '' అని అడిగింది రుక్మిణమ్మ యథాలా పంగా.

''రేఖ''

''ఎవడితో లేచిపోయింది? అందామె నిర్ఘాంతపడిపోతూ.

''ఎవడితోనో కాదు, పుట్టి టికి వెళ్ళి వుంటుంది''

# లేచిపోయింది

''ఏం వాగాలో వాగకూడదో తెలి చావని సన్నాసి! మీ మామగారింటికెళ్ళి తీసుకొ ్కో''

''అది వస్తుందన్న నమ్మకం నాకేం ''

''మాటా మాటా అనుకున్నారా?''

''ఏవో చిన్నచిన్న కీచులాటలుం కుండా వుంటాయా, సంసారమన్నాక''

''ఆ పిల్లను నువ్వు బతకనిచ్చి ండవు, అందుకే పుట్టింటికి వెళ్ళిపోయింది''

''నువ్వూ నన్నే తప్పుపడతావు! అది వచ్చిందాకా నేనూ మీ ఇంట్లోనే భోజనం చేస్తాను''

''అలాగే. ఇంకో వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వు''

''డబ్బు తీసుకుని కొడుక్కు కూడు పెడతావా?''

''అవును. పెళ్ళాం దొరక్క దొర దొరికింది అని దాన్ని చంకనేసుకుని వేరుగ వుంటానని వెళ్ళావు. పెద్ద కొడుకువు, సంసా న్ని పైకి తీసుకురావాల్సిన వాడివి. నీకేం పట్టనట్ల వెళ్ళిపోయావు. నెలకు ముష్టి రెండు వేలిస్తున్నా . నేనెక్కడ నుంచి తెచ్చిపెట్టేది, డబ్బిచ్చి వుం . నాకభ్యంతరం లేదు''

''సాయంత్రం వాళ్ళింటికి వెళ్దాం. న ్వరా''

''మీ మామగారింటికా? ఏ ముఖం ట్టుకుని వస్తాను. 'నా కొడుకు కాపీనం వెధవ, ద డబ్బు తిని దాన్ని రాచి రంపాన పెట్టాడు' అని ప్పనా? తల్లినై వుండీ అలా చెప్పలేను. ఆ పిల్ల ంచిది. నువ్వే వెళ్ళి నచ్చ చెప్పుకో. వస్తుంది''

అయితే, అతనారోజు మామగారిం కి వెళ్ళలేదు. అహంకారం అడ్డొచ్చింది. 'అం పొగరా దానికి? ఆడదన్న తర్వాత అణకువగా ండాలి. తనే మాత్రం రాజీకొచ్చినట్టు కన్పించినా ది నెత్తికెక్కి కూర్చుంటుంది. తను అదంటే లె లేనట్టు వుంటే అదే దారిలోకి వస్తుంది' అను న్నాడు అతను.

అయితే, పూర్తిగా ఆ నిర్ణయంతో సమాధాన పడలేకపోయాడు. 'మొగుడు దగ్గర లేని ఆడది ఏ పనయినా చెయ్యొచ్చు. ఎవడితోనయినా కులుకుతూ వుండొచ్చు. దాన్ని ఓ కంట కనిపెట్టాలి' అన్న ఆలోచన కలిగింది అతని మనసులో. అందుకే ఆ మర్నాడు సాయంత్రం ఐదు గంటలకు రేఖ పనిచేసే కంపెనీకి వెళ్ళాడు. లోపలికి వెళ్ళకుండా దూరంగా ఓ హోటల్ ముందు కాపేశాడు. ఆఫీసులో పనిచేసే వాళ్ళందరూ ఒక్కొక్కరూ వెళ్ళిపోతున్నారు. రేఖ జాడ కన్పించలేదు. 'ఆఫీసరు వెధవతో కులుకుతూందేమో...' అనుకున్నాడు. అంతలో రేఖ సహోద్యోగి సంధ్య బయటికి రావడం కన్పించింది. రాజారావు ఆమెకెదురుగా వెళ్ళాడు భార్య సంగతి కనుక్కుందామని.

అతన్ని చూసి ఆమే పలకరించింది. ''ఏమిటిలా వచ్చారు? రేఖ వారం రోజులు శెలవు పెట్టిందిగా?'' అని.

''అలాగా?'' అన్నాడు రాజారావు విస్తుపోతూ.

''రేఖ శెలవు పెట్టినట్లు మీకు తెలీదా?'' అనడిగింది సంధ్య.

''తెలిస్తే, ఇక్కడికెందుకొస్తానూ?'' అన్నాడతను విరసంగా.

''శ్రీశైలం, మంత్రాలయం వెళ్ళి వస్తానని చెప్పింది నిన్న. వాళ్ళ అమ్మగారూ, నాన్నగారూ కూడా వస్తారని చెప్పింది. మీరెళ్ళలేదా?''

''మాకలా శలవివ్వరు లేండి. పుట్టింటికెళ్తానని చెప్పి వెళ్ళింది. ఇలా తీర్థయాత్రలకు వెళ్తారని నాకు తెలీదు'' అన్నాడతను కప్పిపుచ్చుకుంటూ.

అతనెంత దాచ ప్రయత్నించినా అతని స్వరంలోని అపశృతి ఏదో సంధ్య గమనించకపోలేదు. అయినా ఆమె మరేం మాట్లాడలేదు. ''మరి వస్తానండీ'' అని వెళ్ళిపోయింది.

సంధ్య అలా చెప్పాక అతనికి కొంత మనశ్శాంతి... మితం చిక్కింది, ఎవడితోనో జల్సా చేయడానికి పోలేదని తెలుసుకున్నాక. ఇంటికొచ్చి తల్లికి చెప్పాడు. ''రేఖ వాళ్ళ అమ్మానాన్నలతో శ్రీశైలం, మంత్రాలయం వెళ్ళిందట. వెళ్ళే మనిషి నాకో మాట చెప్పిపోవచ్చుగా?''

''వెళ్తానంటే డబ్బు ఖర్చు అంటావని భయపడి వుంటుంది. పెళ్ళయ్యాక ఆ పిల్లని ఎక్కడయినా తీసుకెళ్ళావా? ఎప్పుడూ కొంపా, ఆఫీసూ! ఆ పిల్లకు విసుగేసి వుంటుంది, నీ పిసినారితనం చూసి'' అంది రుక్మిణమ్మ.

''నువ్వూ, నాన్నా వచ్చిన డబ్బు వచ్చినట్టు తగలెయ్యబట్టే మన సంసారమీగతికి వచ్చింది. మీ దుబారా తనానికి నెలకు రెండు వేలు చొప్పున నాకు జుర్మానా విధించావు''

''డబ్బే సర్వస్వం కాదురా నాయనా. మనిషి హాయిగా బతకటం ముఖ్యం''

''నీ నీతులు వినేందుక్కాదు నేనిక్కడికి వచ్చింది. వంటయితే అన్నం పెట్టు''

రేఖ తీర్థయాత్రలకు వెళ్ళిందని సంధ్య చెప్పినా అతనికి పూర్తిగా నమ్మకం కలగలేదు. అందుకే భోజనం చేసి, తన ఫ్లాటుకు వెళ్తూ తోవలో మామగారింటికి ఫోను చేశాడు. రింగవుతోందిగానీ, ఎవరూ ఫోనెత్తలేదు. అంటే వాళ్ళందరూ తీర్థయాత్రలకు పోయివుండాలి. అలా నిర్ధారణ అయ్యాక అతనికి మనస్థిమితం చిక్కింది.

ఆ వారం రోజులూ హాయిగా కాలం గడిపాడతను. తల్లి అదనంగా అడిగిన వెయ్యిరూపాయలు ఇవ్వలేదు. రేఖ ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తుందో లెక్కచూసుకుని అప్పుడు తనున్న రోజులకు ఎంతయిందో లెక్క కట్టి తల్లికి డబ్బివ్వాలని నిర్ణయించుకున్నాడతను. వారం గడిచి, పది రోజులయింది. అయినా రేఖ జాడలేదు. ఓ రోజు సాయంత్రం ఆమె ఆఫీసుకు వెళ్ళాడు. చూసి కూడా చూడనట్టు ఆటో ఎక్కి వెళ్ళిపోయింది రేఖ. ఆఫీసులో అయితే తీరిగ్గా మాట్లాడటం కుదరదని ఓరోజు సాయంత్రం మామగారింటికి వెళ్ళాడు రాజారావు.

అతను వెళ్ళేటప్పటికి ఆయనేదో పుస్తకం చదువుతూ వరండాలో కూర్చునున్నాడు. అల్లుడిని చూసి మర్యాదగా ఆహ్వానించాడు రామారావు.

''రావయ్యా, రా. చాలా రోజులయిం నిన్ను చూసి'' అన్నాడాయన.

''ఏదీ, తీరికుండి చావటం లేదండీ'' న్నాడు రాజారావు.

''పొన్లే తీరికదొరికి వచ్చావు. సం షం'' అంటూ, ''ఏయ్ అరుంధతీ! ఓ కాఫీ ావు'' అన్నాడు గుమ్మం వైపు వంగి భార్యతో.

''రేఖ లేదాండీ, ఇంట్లో?''

ఆయన దానికి సమాధానం చెప్పలేదు. లక్ష్మ ణరేఖ అంటే ఏమిటో తెల్సా నీకు? అది వ ్యాదా రేఖ. దాన్ని ఎవరూ దాటకూడదు. సమ ంలో ప్రతి వ్యక్తీ స్వతంత్రంగా బతకాలి. కానీ శృంఖ లత్వం కూడదు. ఇతరుల స్వేచ్ఛను అప రించ కూడదు. అలా నిబద్ధంగా బతకటాన్నే మ ాళ్ళు లక్ష్మణరేఖ అంటారు. రాజకీయ శాస్త్రంలో రెండు పదాలున్నాయి, ఫ్రీడం, లిబర్టీ అని. మనకు కావల్సింది స్వతంత్రమే కానీ, స్వేచ్ఛ కాదు, విశృంఖలత్వం కాదు. అందుకే అన్నారు, నీ చెయ్యి కున్న స్వాతంత్ర్యం నా ముక్కుకు తగల నంత వరకే అని...''

ఆయన అలా ప్రవాహంగా మాట్లా డుతూనే వున్నాడు. ఆయన తనని తిడు తున్నాడో, లేక మామూలుగా తన ధోరణిలో మాట్లాడు తున్నాడో తేల్చుకోలే కపోయాడు రాజారావు.

అరుంధతి ఓ కప్పులో కాఫీ తీసుకు వచ్చింది. అల్లుడిని ఆమె పలకరించలేదు. కాఫీ టీపాయ్‌మీద పెట్టి ల లికి వెళ్ళిపోయింది.

''మీరు తీసుకోరా?'' అడిగాడు రాజా వు, ఏం మాట్లాడాలో తోచక.


''నేనెప్పుడు పడితే అప్పుడు కాఫీ త ను, పొద్దునొకసారీ, సాయంత్రం ఒకసారీ ప్పు. నువ్వుకానీ''

రాజారావు కాఫీ తాగుతున్నాడు కానీ, తను వచ్చినట్టు తెల్సినా రేఖ రాకపోవటం చూసి నికి లోలోపల మండిపోసాగింది.

''మీ అమ్మగారెలా వున్నారు? ఎప్ప ైనా ఆమెను చూడటానికి వెళ్తున్నావా? పిల్లలు ్కొ చ్చాక ముసలితనంలో ఆసరాగా వుంటారని అను కునే తరం మనుషులం మేము. మనిషి అనేక రుణాలతో పుడతాడు. సరైన వ్యక్తి ఆ రుణాలను తీర్చుకోవాలి. 'దేవానాంచ, పితౄణాంచ, రుషీ ణాంచ, తథానరః రుణవాన్ జాయతే' అన్నారు. కనుక ఈ రుణాలను చెల్లించుకోని మనిషికి ఇహం లోనూ, పరంలోనూ సుఖం లభించదు...''

ఆయన మాటలకడ్డొస్తూ, ''నేనిప్పుడు మా అమ్మగారింట్లోనే వుంటున్నా నండీ'' అన్నాడు రాజారావు.

''మంచిపని చేశావు, కొడుకు దగ్గరుంటే తల్లికి ఆనందంగా వుంటుంది. నిజానికి తల్లికేం కావాలి! తన కొడుకు యోగక్షేమం.



నువ్వు వాళ్ళకి ఏమన్నా ఇద్దామన్నా వాళ్ళు నీ దగ్గర నుండీ ఏం తీసుకోరు. అందుకే అన్నారు, జననీ, జన్మభూమీ స్వర్గం కంటే గొప్పవని. రావణవధ అయింతర్వాత రాముడు లంకలోకి ప్రవేశిం చాడు. లంక ఎలా వుంది! ఎత్తయిన మేడలు, మిద్దెలు, ఉద్యానవనాలు, భూతల స్వర్గంలా వుంది. లంక అందాన్ని చూసి లక్ష్మణుడు 'మన అయోధ్యలో ఏముంది? ఇక్కడే వుండిపోదాం' అన్నాడు. అప్పుడు చెప్పాడు శ్రీరామచంద్రుడు. 'అపి స్వర్ణమయీ లంకా నమే రోచతే లక్ష్మణా, జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అని.

**కాకాని చక్రపాణి**

'కన్నతల్లీ, కన్నభూమీ, స్వర్గానికంటే గొప్పవి. మనం మన అయోధ్యకు వెళ్ళిపోదాం' అన్నాడు.

ఇది త్రేతాయుగంలోని మాటకాదు. విశ్వజనీ నమైన సత్యం. మనిషన్నవాడు శ్రీరామచంద్రుడి లాగా బతకా లయ్యా, అందుకే ఆయన్ని 'మర్యాదా పురుషోత్త ముడ'న్నారు. మర్యాద అంటే గీత. ఆ గీతను దాటి ఆయన ప్రవర్తించలేదు. తల్లిదండ్రులపట్ల, సోదరులపట్ల, గురువులపట్ల, భార్యపట్ల, సమాజంపట్ల తన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించిన వ్యక్తి...''

ఆయన మాటలకడ్డొస్తూ, ''రేఖ లేదాండీ'' అని అడిగాడు రాజారావు మళ్ళీ.

ఆయన ఈసారీ అతని ప్రశ్నకు జవాబివ్వ లేదు.

''రామాయణం ఎప్పుడైనా చాదివావు టయ్యా? జీవితంలో ప్రతి వ్యక్తీ ఒకసారయినా అవశ్యం పఠించవలసిన గ్రంథం అది. వాల్మీకి

రామాయణాన్ని అందుకే తెలుగులోకి ఎంతో మంది అనువదించారు.

'ఎంతోమంది అనువదించారు కదా, మళ్ళీ ఎందుకు అనువదిస్తున్నావయ్యా' అంటే విశ్వనాథ సత్యన్నారాయణగారు ఏం చెప్పారో తెల్సా?

'మరలనిదేల రామాయణం బన్నచో నీ ప్రపంచమెల్ల నెల్లవేళ

తినుచున్న యన్నమే తినుచున్న దిన్నాళ్ళు, తన రుచి బతుకులు తనవిగాన

చేసిన సంసారమే చేయుచున్నది, తనదైన యనుభూతి తనదిగాన

తలచిన రామునే తలచెద నేనును, నా భక్తి రచనలు నావిగాన'

అన్నాడు. కనుక మనం మళ్ళీ మళ్ళీ రామాయణం చదవాలి...''

ఇలా ఆయన మాట్లాడుతూ వుంటే మనసులో బలహీనంగా ''రేఖ'' అని నసిగాడు రాజారావు.

ఇదివరకు రోజుల్లో భార్య పుట్టింటికి వెళ్ళినప్పుడు అతను నిరభ్యంతరంగా ఇంట్లోకి వెళ్ళేవాడు. ఇప్పుడు అతనికా ధైర్యం లేదు. ఏదో హక్కును కోల్పోయిన భావన అతన్ని పట్టి పీడించింది.

అయితే, రామారావు అతని నసుగుడు వినలేదు. తన ధోరణిలో తను చెప్పుకుపోయాడు.

''ఓసారి చదివేశాం. కథ విన్నాం అంటే కుదరదు. మనకు జ్ఞాపకముండేవి ఏమిటి? 'కట్టె, కొట్టె, తెచ్చె' అన్న మూడు ముక్కల కథ. మనకు కావల్సింది కథకాదు. ఆ మర్యాదా పురుషోత్తముడు ఎలా ప్రవర్తించాడా అని. ఎలా ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించాడా అని. భార్యాభర్తలు బతుకునెలా పంచుకోవాలా అని...''

ఆయన అలా మాట్లాడుతూంటే రాజారావుకి ఓపిక నశించింది. అలా మాట్లాడటం రేఖ ప్రస్తావన తీసుకురావటం ఆయనకిష్టం లేకనే అని స్ఫురించింది అతనికి. అసలు రేఖ అక్కడే వుందా అన్న అనుమానం వచ్చింది అతనికి.

చేసేదేం లేక, ''సరే, వస్తానండీ'' అని వాడ తను.

''మంచిది, వెళ్ళిరా'' అని చెప్పాడాయన. లేచి, గేటుదాకా వచ్చి, మర్యాదగా వీడ్కోలు పలికాడు.

వీధినపడ్డ రాజారావుకు దిగులు పట్టుకుంది. ఆ దిగులు డబ్బుకు సంబంధించింది. 'తన జీతంలో సగం తను ప్రావిడెంటు ఫండుకు కాంట్రిబ్యూట్ చేస్తున్నాడు, సగం ఫ్లాటు తీసుకున్నందుకు చేసిన అప్పు ఇన్‌స్టాల్‌మెంటు కింద పోతోంది. ఇప్పటిదాకా రేఖ సంపాదనతోనే సంసారం గడిచిపోతోంది. పై సంపాదన వచ్చే సీటు నుంచి తీసేసి తన్ను పైసారాని సీటులో వేశారు. ఫస్టులోగా రేఖ తిరిగి రాకపోతే తను ఇరకాటంలో పడిపోతాడు. స్కూటర్‌లో పెట్రోలు పోయించుకోవాలన్నా ఇబ్బందే. ఆ పైన తల్లి–తను ఆమె ఇంట్లో వుంటున్నందుకుగాను వెయ్యి అదనంగా, అంటే మొత్తం మూడు వేలు ఇమ్మంటోంది' రాబోయే ఒకటో తారీఖుకల్లా భార్య ఇంటికి రాకపోతే, ఆమె జీతం తనకీయకపోతే ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయాడు రాజారావు.

రేఖ ఇంటికి తిరిగి రానందుకు బాధపడుతూనే మరో వారం రోజులు గడిపాడు రాజారావు. మొగుణ్ణి వదిలేసిన ఆడదాన్ని సమాజం బతకనివ్వదని అతని అభిప్రాయం. ఎప్పుడో తప్పక వస్తుంది. వచ్చి తన కాళ్ళమీద పడి ఏలుకోమని ప్రార్థిస్తుంది. ఇంత చదువు చదివిన మామ కూడా తన కాళ్ళు పట్టుకునే రోజు ఎప్పుడో తప్పక వస్తుంది. అయితే, ఈలోపల తాను తన ఆర్థిక పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలి? తమ ప్రావిడెంటుఫండు కాంట్రిబ్యూషను తగ్గించుకోవచ్చు. ఫ్లాటు అద్దెకిచ్చి తల్లి దగ్గర వుండచ్చు. అద్దెకిస్తే కొంప నాశనమవుతుంది. అద్దెకున్న వాళ్ళు ఇంటిని ఇష్టమొచ్చినట్టు వాడతారు. రాజారావుకు ఆ రెండు గత్యంతరాలూ నచ్చలేదు. అందుకే రేఖ తన ఇంటికి రావాలని ప్రయత్నించాడు.

ఓ రోజు రేఖ ఆఫీసుకెళ్ళాడు రాజారావు. బాస్ పిలుపున రేఖ ఆయన గదిలోకెళ్ళబోతూంటే అటెండరు వచ్చి చెప్పాడు రాజారావు ఆమెకోసం వచ్చినట్టు. ''విజిటర్స్ లాంజ్‌లో కూర్చోమని చెప్పు'' అని ఆమె తన ఆఫీసర్ని కలవటానికి వెళ్ళింది. ఆయనతో డిస్కషన్స్‌లో ఓ అరగంట గడిచిపోయింది. ఈ అరగంటసేపూ విజిటర్స్ లాంజ్‌లో కూర్చున్న రాజారావు కడుపు మండిపోయింది. 'భర్తంటే ఇంత చులకనా? అయినా ఇంతసేపూ అది వాడితో ఏం చేస్తోంది? పైగా తనేదో తన్ను రాచి రంపాన పెట్టినట్టు కొంపలో నుంచి లేచిపోవటం. వళ్ళు పొగరు, ఇంటికొచ్చిం తర్వాత దాని చెముడాలెక్కదీయాలి' ఇలా సాగాయి రాజారావు ఆలోచనలు.

చివరకు రేఖ విజిటర్స్ లాంజ్‌లోకి వచ్చి, అతనికెదురుగా నిలబడి, ''ఏమిటి?'' అనడిగేంత వరకూ అతను అనుమానం రేపిన చిచ్చులో దహించుకుపోయాడు.

''శ్రీశైలం, మంత్రాలయం వెళ్ళావట, నాకు చెప్పాల్సిన పనిలేదా?''

''ఎందుకు చెప్పాలి? నా ఇష్టం. నేను వెళ్ళదల్చుకున్న చోటికి వెళ్తాను''

''మొగుడితో ఇలాగేనా మాట్లాడేది?''

''నేను మొగుడని భావించినప్పుడే నీకు మొగుడన్న అస్తిత్వం. నేనలా భావించటం లేదు''

''అంటే మొగుడ్ని వదిలేసి బతుకుతావా?''


''అది నాకు సంబంధించిన విషయం. నీతో చర్చించాల్సిన పనిలేదు''

''నన్నిలా అర్థాంతరంగా ముంచితే ఎలా?''

''అది నువ్వాలోచించుకోవాల్సిన విషయం. నీతో గంటలు మాట్లాడే తీరిక నాకు లేదు. ఇంకెప్పుడూ ఆఫీసుకు రాకు. నే వెళ్తున్నాను'' అని చెప్పేసి ఆమె ఆఫీసు లోపలికి వెళ్ళిపోయింది.

గత్యంతరం లేని రాజారావు తిరుగుముఖం పట్టాడు. ఆరోజు సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికెళ్ళాక చెప్పాడు తల్లితో, ''దాని ఆఫీసుకెళ్ళాను. నాతో మాట్లాడటమే కష్టమైపోయింది దానికి''



''ఆ పిల్లని ఎంత బాధపెట్టావో. ష ్, ఓ రెండు నెల్లు పుట్టింట్లో వుండనీ. నీమీద కోపం తగ్గాక అదే వస్తుంది'' అంది రుక్మిణమ్మ.

''నీకేం నువ్వు బాగానే చెప్తావు. రేపు స్టుకు అది రాకపోతే నేను ఇబ్బందుల్లో పడిపోత ు''

''అయితే, నన్నేం చేయమంటావురా?

''నువ్వూ నేనూ దాని పుట్టింటికెళ్ళి తేల్చు కుందాం ఏమిటో సంగతి''

''సరే, రేపాదివారం వెళ్దాములే''

అనుకున్నట్టే తల్లీ కొడుకూ ఆ ారం సాయంత్రం నాలుగ్గంటలకి రేఖ పు ంటికి వెళ్ళారు. సోఫాలో కూర్చుని టీవీ చ స్తున్న రామారావు ''రండి'' అని మర్యాదగా ఆ ్వానిం చాడు. లోపలున్న భార్యను కేకేస్తూ, '' ుక్మిణ మ్మగారూ, రాజారావూ వచ్చారు' అని చెప్పాడు.

అరుంధతి వచ్చి వియ్యపురాలిని ఁ కరిం చింది.

''రేఖ లేదూ ఇంట్లో?'' అనడిగిండ రుక్మి ణమ్మ.

''వుంది. కాఫీ కలిపి తీసుకు వస్తుంది' అంది ఆమె.

ఓ పది నిమిషాల తర్వాత రేఖ ట్రే కాఫీ పట్టుకు వచ్చింది. ట్రే టీపాయ్‌మీద పెట్టి, ్తగా రిని చూసి పలకరింపుగా నవ్వి ఆమెకు కా కప్పు అందించింది. మిగతావాళ్ళు ఎవరికప్పులు ాళ్ళు తీసుకున్నారు.

''సంసారమన్నాక ఏవో గొడవల ుతూ వుంటాయి, అమ్మాయి! అందుకని నువ్వు ుట్టిం టికి వచ్చి కూర్చోవటమేం బాగాలేదు'' అంది రుక్మిణమ్మ కోడలితో కాఫీ తాగుతూ.

''అది జైలు, అత్తయ్యా! మనిషి ముఖ్య కాక డబ్బే ముఖ్యమైన చోట ఎవరైనా ఎలా ండగ లరు?'' అంది రేఖ.

''పోనీ పెద్దదాన్ని, 'నాకష్టం ఇదీ' అ ాతో చెప్పొచ్చుగా. నేను సర్దుబాటు చేసేదాన్ని''

''అవి, భార్యాభర్తలు సర్దుబాటు చేసుక ాల్సి నవేగానీ, మరొకళ్ళు చేసేవి కావు అత్తయ్యా!''

''పోనీ మీరే చేసుకోండి. సమస్య లొచ్చినప్పుడు చర్చించి పరిష్కరించు కోవాలిగానీ, సంసారాలు కాదను కుంటే ఎట్లా?''

''మీకు ఆ సంసారం సంగతి తెలీదు. నేను డబ్బు సంపాదించే యంత్రాన్ని. కానీ, పైసా నా అవసరా నికి ఖర్చు పెట్టుకోకూడదు. అక్కడ బతకటం కష్టం, చావటానికి వీల్లేదు. మౌనంగా వున్నా తప్పే, మాట్లాడినా తప్పే. ఆఫీసు నుండి క్షణం ఇంటికి ఆలస్యంగా వస్తే ఎవడో రంకుమొగుడితో పోయినట్టే లెక్క. అది ఇల్లుకాదు, నరకం''

''నోర్మూసుకో, నా ఇల్లు నరకమా? ఎంత పొగరు'' అన్నాడు రాజారావు కోపంగా.

''నేను నీతో మాట్లాడటం లేదు. ఆ మాట నేనూ అనగలను. కానీ నా సంస్కారం అందుకను మతించటం లేదు. 'నా ఇల్లు, నా ఇల్లు' అంటు న్నావు. ఆ ఇల్లు నీకెట్లా వచ్చింది? ఫ్లాటు ఇన్‌స్టాల్ మెంటంతా నీ జీతంలో కట్టటం వల్ల నా జీతంతో సంసారం గడిచింది. నా సంపాదన లేకపోతే నీకు వుండ ఇల్లూ లేదు, తిన తిండీ లేదు. పొగర న్నావు! అదెవరికుందో తెలుస్తూనే వుంది. పొగరు బోతుతనం అజ్ఞానం వల్ల వస్తుంది. అజ్ఞానులతో నేను ఏమీ చర్చించను''

అలా కోడలు మాట్లాడటం చూసి రుక్మిణమ్మ నిర్ఘాంతపోయింది.

''నువ్విలా మాట్లాడతావని నేననుకోలే దమ్మా'' అంది.

''నాకు ఈ మాటలు రావు అత్తయ్యా, నేను నేర్చుకోవాల్సి వచ్చింది''

''ఇంతకీ ఏమంటావమ్మా! మా ఇంటికొస్తావా లేదా?''

ఈ సంభాషణంతా వింటున్న రామారావు ఇంక ఉండబట్టలేకపోయాడు. ''ఆడదే అణగిమ ణగి వుండాలనే రోజులు పోయాయి, అక్క గారూ! వాళ్ళు ఒకచోట కలసి వుండాలో లేదో వాళ్ళే నిర్ణయించుకుంటారు. నేను మాత్రం ఇందులో కల్పించుకోదల్చుకోలేదు. మా ఆవిడ అభిప్రాయమూ అదే. తన మంచేదో నిర్ణయించు కునే సామర్థ్యం రేఖకుందని మా నమ్మకం''

''పెద్దవాళ్ళం మనం కలుగజేసుకోకపోతే సంసారాలు కూలిపోతాయి''

''పెద్దవాళ్ళం చెప్పగలంగానీ, సంసారాలు చేయించలేం'' అంది అరుంధతి.

''మొగుడు లేకుండా ఎలా బతుకుతుంది? ఇంకోణ్ణెవణ్ణయినా వెతుక్కుంటుందా?'' అన్నాడు రాజారావు మంటగా. తన తల్లి అంత మెత్తగా మాట్లాడటం చూసి అతనికి కోపం వచ్చింది. భార్యని తిట్టటంలో అది బహిర్గత మైంది.

''చూసుకున్నా నాకభ్యంతరం లేదు. మొగుడు-ఎలాంటి వాడైనా, వాడే సర్వస్వం కాదు'' అన్నాడు రామారావు.

రుక్మిణమ్మకు తెలుసు తన కొడుకు స్వభావం. అయినా, రామారావు తన కొడుకును తప్పుపట్టటం ఆమె సహించలేకపోయింది. ''మా అబ్బాయి మగాడు. ఈ పిల్ల కాకపోతే మరొకతి సలక్షణంగా వస్తుంది'' అంది.

''నా కూతురు నాకు కొడుక్కంటే తక్కువేం కాదు. దానికీ సలక్షణంగా మరోడు వస్తాడు. మాటకు మాట తెగులు. నేనసలు ఈ చర్చలోకి దిగదల్చుకోలేదు. వాళ్ళిద్దరూ రాజీపడి సంసారం చేసుకుంటే నాకభ్యంతరం లేదు. అయితే, దాన్ని బలవంతాన మాత్రం కాపురానికి పంపించను.

'నష్టే, మృతే, ప్రవ్రజితే, క్లీబే, పతితౌ ఏతౌ
పంచత్సు ఆపత్సు స్త్రీణాం పతిరన్యో విధీ యతే'

అన్నారు. భర్త వదిలేసినా, చనిపోయినా, సన్యాసం స్వీకరించినా, నపుంసకుడైనా, పతితు డైనా స్త్రీ మరో వివాహం చేసుకోవచ్చని చెప్పారు. పతనం ఎన్నో రకాలుగా వుంటుంది. మనిషిని మనిషిగా బతకనివ్వకపోవటం మానవత్వం నుండి పతనమవటమే. రాక్షసుల నుండి మానవులు పారి పోవటం సహజమే కదా! కనుక, అక్కగారూ మానుండి మీకేం సాయం లభించదు. నా కూతురు ఆడది కనుక, దానికి మొగుడే గత్యంత రమన్న న్యూనతాభావం నాకూ-మాకు లేదు. మొగుడు ఏలుకోకపోతే ఆడపిల్ల ఏమయిపోతుం దని దిగులుపడే వ్యక్తులం కాదు మేము. కాలమే తేలుస్తుంది వాళ్ళ సంబంధాన్ని'' అన్నాడు రామా రావు.

అంత నిక్కచ్చిగా చెప్తున్నప్పుడు ఇంక మాట్లా డేదేం కన్పించలేదు రుక్మిణమ్మకు.

''మరి వస్తామమ్మా'' అంది లేస్తూ, కోడలితో.

''పదవే అమ్మా, లేచిపోయిందా నితో ఇంక మాటలెందుకు?'' అన్నాడు రాజారావు మండిపోతూ.

''సంతోషం బాబూ, వెళ్ళిరా. నువ్విలా మాట్లాడుతూ వుంటే ఏ ఆడ దయినా లేచిపోతుంది. అలా లేచిపో యినందుకు ఆమెనెవరూ తప్పుప ట్టరు'' అన్నాడు రామారావు వాళ్ళను సాగనంపటానికి లేస్తూ.

★

